# అనగనగా... ఒక కథ

శ్రీ

''స్వ గృహే పూజ్యతే మూర్ఖః స్వగ్రామే పూజ్యతే నరః
స్వదేశే పూజ్యతే రాజా విద్వాన్ సర్వత్ర పూజ్యతే

అన్న ప్రాచీన శ్లోకానికి తాత్పర్యంగా- తార్కాణంగా- సాక్షాత్కారంగా... ఇన్నాళ్ల తర్వాత మనకి కనిపించిన ఈ మధుర గాయకుడు మహానందంగారిని మహదానందంగా మన వూరికి మళ్లీ ఆహ్వానిస్తున్నాను'' అన్నాడు కరణంగారు.

## ప్రేమగీతం

చప్పట్లు మార్మోగాయి.

మహానందం కళ్లల్లోంచి పొంగి పొరలుతున్నాయి ఆనందాశ్రువులు!!

తనపై అంతటి ఆప్యాయతానురాగాలు చూపిస్తున్న తమ ఊరి ప్రజలందరి ఆశీస్సుల వల్లే ఐదారు వారాల తర్వాత విచిత్రంగా తమవాళ్ల మధ్యకి రాగలిగాను అనుకుంటున్నాడు.

అవును అతను అనుకోడమేగాని అనలేడు-

అతని ఐదారు వారాల అనుభవాలు చెప్పలేడు. పుట్టగానే దేవుడతని గొంతును నొక్కేసినా పెరిగేకొద్దీ అద్భుతమైన ఈల పాటని అందించటం ఓ చిత్రమైన దైవలీల- అంటారు అందరూ.

రాష్ట్ర ప్రభుత్వం మ్యూజిక్ మిమిక్రీ జానపద నృత్యాల కళాకారుల్తో, గౌహతీ కళాసమారోహ్‌కి వెళ్తున్నారు- మహానందం ప్రత్యేక కళ ఈల పాట కూడా సమారోహ్‌కి ఎంపిక చేయబడింది- టూరిజం డిపార్ట్‌మెంట్ వారి ప్రత్యేక బస్సు గౌహతికి చేరింది! ముప్పై ఏళ్లు నిండిన మహానందం ఏ వాయిద్య పరికరం లేకుండా రెండువేళ్లు నోట్లో పెట్టుకుని శాస్త్రీయ గీతాలాపన, లలిత సంగీతం, జానపద సంగీతం, ఇంగ్లీషు, హిందూస్థానీ సంగీతాలూ ఎన్నెన్నో పక్షుల అరుపులు అత్యద్భుతంగా వినిపించి అందరి కళాకారుల కన్నా ఎక్కువ మన్ననలని పొందాడు.

★ ★ ★

విజయోత్సాహంతో ఆంధ్రా జట్టు బస్సు వెనక్కి మళ్లింది- బస్సు రిపేర్లు రావటం- మధ్యలో హోటళ్లకీ ఇలా, ఇంచుమించు రెండు రాత్రులూ... రెండు పగళ్లూ ప్రయాణానికి పడుతోంది.

ఆ తిరుగు ప్రయాణంలో ఓ రాత్రి...11 గంటల వేళ...

ఓ రోడ్డుమీద ధాబా హోటల్ దగ్గర బస్సు ఆగింది.

జనంలో కొందరు కిందకి దిగారు- మహానందం కూడా దిగాడు- తమాషా ఏంటంటే సమారోహ్‌లో అందరికన్నా ఎక్కువ ప్రశంసలు అందుకున్న మహానందానికి మిగిలిన మిత్రుల్లో మిత్రత్వం తక్కువైపోయింది- బస్సుడు జనం కేరింతల్లో అతను ఒంటరివాడైపోయాడు.

★ ★ ★

ఒంటరిగా చీకటిగా వున్న ఆ కొండచరియ ప్రాంతంలో ఉన్న మహానందం కాలు ఒక్క అడుగు పక్కకి పడ్డంతో దట్టమైన తుప్పల కింద ఉన్న రాళ్లపైన జారిపడ్డాడు- పడీ పడ్డంతో స్పృహ కోల్పోయాడు- డ్రైవరు కొంతసేపు హారన్ మ్రోగించాడు- తోటి ప్రయాణీకులు కొంతసేపు అరిచారు- ధాబా వాళ్లు కూడా ప్రయత్నం చేసారు- విసిగి విసిగి బస్సు వెళ్లిపోయింది- ఎక్కడికి పోయాడో అనుకుంటూ.

మూలగడానికి కూడా నోరు లేకుండా ఈలెయ్యడానికి కూడా స్పృహ రాకుండా పడి వున్నాడు మహానందం.

తెల్లారింది.

ఎవరో పుణ్యాత్ముడు అతన్ని చూసాడు.

ఓ గుర్రబ్బగ్గీలో వేసి హాస్పిటల్‌కి చేర్చాడు.

★ ★ ★

తలకి పెద్ద దెబ్బే తగిలింది.


కాలు, చేయి ఫ్రాక్చర్ అయ్యాయి.

గాయాలు కోలుకునేప్పటికి ఆరు వారాలు పట్టింది- అడ్రస్ చెప్పలేని, పసిబాలుడిలా కళ్లనీళ్లెట్టుకుంటున్నాడు మహానందం.

రాసి చూపిద్దామంటే చేతులకి కట్టున్నందుకు అసమర్థుడయ్యాడు.

''కాస్త కోలుకోగానే మీ ఊరెళ్దురుగానీ'' అని ఓదారుస్తున్న హాస్పిటల్ స్టాఫ్ భాష అర్థమవ్వని తన పరిస్థితికి విషాదంగా నవ్వుకునేవాడు.

**ఒంటరిగా చీకటిగా వున్న ఆ కొండచరియ ప్రాంతంలో ఉన్న మహానందం కాలు ఒక్క అడుగు పక్కకి పడ్డంతో దట్టమైన తుప్పల కింద ఉన్న రాళ్లపైన జారిపడ్డాడు- పడీ పడ్డంతో స్పృహ కోల్పోయాడు- డ్రైవరు కొంతసేపు హారన్ మ్రోగించాడు- తోటి ప్రయాణీకులు కొంతసేపు అరిచారు- ధాబా వాళ్లు కూడా ప్రయత్నం చేసారు- విసిగి విసిగి బస్సు వెళ్లిపోయింది- ఎక్కడికి పోయాడో అనుకుంటూ.మూలగడానికి కూడా నోరు లేకుండా ఈలెయ్యడానికి కూడా స్పృహ రాకుండా పడి వున్నాడు మహానందం.**



చుట్టూ పేషెంట్లెవరూ లేనప్పుడు, ప్రశాంతంగా ఉన్నప్పుడు అతని పాట వినాలని డాక్టర్లూ, స్టాఫ్ గుమిగూడేవారు.

అదిగో అలాంటప్పుడే గౌహతి సమాహార్‌కి వెళ్లి అతని గానాన్ని విని, థ్రిల్ అయిన ఒక వ్యక్తి పేషెంట్‌గా వచ్చి, ఇతనికి అక్కడ సభలో పొందిన మర్యాదలు, మన్ననలు చెప్పాడు.

★ ★ ★

విద్వాన్ సర్వత్ర పూజ్యతే- ఏ దేశంలో ఏ పరిస్థితిలో ఉన్నప్పటికీ... అతని కళ అతనికి గౌరవాన్ని ఇస్తూనే ఉంటుంది- జన్మ సార్థక్యాన్ని రుజువు చేస్తూనే ఉంటుంది.

ఆ ఐదారు వారాల్లో అతనికి ఎన్నో అవార్డుల్నీ రివార్డుల్నీ మించిన సన్మానాలే జరిగాయి- అతన్ని ప్రేమించే వాళ్లెందరో... తెలిసింది!

మహానందం మహదానందంగా ఇంటికి చేరాడు.

రోజూ భార్యని పిలిచే విజిల్ ప్రేమగీతం పలికించాడు.

కానీ... భార్య ఎదురు రాలేదు-

ఇంట్లో కొందరు చుట్టాలు సైలెంట్‌గా కూచుని వున్నారు.

తన పాటని చూసి ప్రేమించి పెళ్లాడిన మహలక్ష్మి లేదు- తను పోయానని బెంగతో ఆత్మహత్య చేసుకుందిట!

కొండ చరియల్లోంచి జారిపడడం వల్లే ఇతనికి మాట పడిపోయిందని హాస్పిటల్ వాళ్లు నిర్ణయానికొచ్చేశారు.

కొన్నాళ్లకి చేతికట్లు విప్పారు. పెన్ను పట్టుకు రాయడానికి వ్రేళ్లకి పట్టు కుదరకపోయినా, తనకి పట్టుదొరికిన 'ఈలపాట' మహానందమ్మీద వాళ్లందరి మమకారం పెంచింది.

ఇంకక్కణ్ణుంచి అతనిలోని కళాకారునికి బ్రహ్మరథం పట్టారు హాస్పిటల్ సిబ్బంది.

అతడెవరో అనామకుడైన మూగవాడు కాదు- అతనిలో దాగిన విద్వత్తుకి విస్తుపోయారు డాక్టర్లు.

మహానందంలోంచి... ఆనందం ఒక్కడే మిగిలాడు. ఆనందంలోంచి 'మహ' వెళ్లిపోయింది అనుకున్నాడు- ఇంకెప్పుడూ అతను పాట పాడలేదు.

కానీ ఆయనెప్పటికి తెల్సుకుంటాడు... స్వర్గంలోని మహలక్ష్మికి అతని పాటే మహదానందమని.

ఏమో...

★